మహిళ లను వేధిస్తే కఠిన చర్యలు

రాచకొండ సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను షీ టీమ్స్ వదిలిపెట్టదని మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి సూచించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలలో తిరగుతూ షీ టీమ్స్ డెకాయి ఆపరేషన్లు చేస్తున్నాయని, పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నారని సీపీ తెలిపారు. పట్టుబడ్డ వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో షీ టీమ్స్‌కు గత నెల 16వ తేదీ నుంచి 31 వరకు 183 ఫిర్యాదులు అందాయని, ఆయా ఫిర్యాదులపై విచారణ చేసి దర్యాప్తు పూర్తి చేయగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ 147 మంది పోకిరీలకు ఎల్బీ నగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయం ఆవరణలో డీసీపీ ఉషా విశ్వనాథ్ నేతృత్వంలో వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

మేడ్చల్, జూన్ 14 : బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం గ్రామానికి చెందిన బాలిక గురువారం సాయంత్రం పక్కింటికి ఆడుకోవడానికి వెళ్లింది. ఇదే అదనుగా భావించిన ఆ ఇంట్లో ఉండే వ్యక్తి బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఫొటోలు మార్ఫింగ్ చేసి బెదిరింపులు

పీర్జాదిగూడ, జూన్ 14: ఓ బాలికకు సంబంధించిన ఫొటోలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా కొడకండ్ల గ్రామానికి చెందిన పకిదిదల అజయ్‌కుమార్ ఓ బాలికకు సంబంధించిన ఫొటోలను అశ్లీల చిత్రాలుగా మార్చి ఫేక్ ఇన్‌స్టాగ్రామ్, ఫేక్ వాట్సాప్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడు. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మేడిపల్లి పోలీసులు అజయ్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆ 15 లక్షలు ఎవరెవరికి?

అవినీతికి అడ్డాగా సీసీఎస్

సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్) అవినీతి అక్రమాలకు అడ్డాగా మారింది. సీసీఎస్‌లో దాదాపు 80 శాతం కేసుల్లో అధికారుల చేతివాటం నడుస్తుంది. గురువారం సాయంత్రం రూ. 3 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సుధాకర్‌ను విచారించడంతో పై అధికారులకు కూడా లంచం డబ్బుల్లో వాటాలున్నాయని చెప్పాడు. బాధితుడు రంగస్వామి రెండు రోజుల నుంచి రూ. 2.5 లక్షల లంచం ఇవ్వడానికి వచ్చాడు. అయితే తనకొక్కడికే కాదని పై అధికారులకు కూడా ఇవ్వాలని రూ. 5 లక్షలు తెస్తేనే డబ్బులు తీసుకుంటానంటూ సుధాకర్ తెలిపాడు. రూ. 3 లక్షలు తేవడంతో గురువారం వాటిని తీసుకుంటూ సుధాకర్ ఏసీబీకి చిక్కాడు. శుక్రవారం ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. టీమ్ - 7 ఏసీపీని కూడా ఏసీబీ విచారించింది. ఆయనకు ఈ లంచం డబ్బుల్లో వాటా ఉందా అనే విషయంపై ఏసీబీ ఆరా తీసింది. అయితే తనకు ఆ విషయం తెలియదంటూ ఏసీపీ పేర్కొన్నాడు. ఆయనతో ఏసీబీ స్టేట్‌మెంట్ తీసుకున్నారు.

కేసు క్లోజ్ చేయడానికి లంచం..

నగరానికి చెందిన సత్యప్రసాద్ యాప్రాల్‌లో ఉన్న విల్లాను అమ్మేందుకు నిర్ణయించుకొని బోయిన్‌పల్లికి చెందిన రంగస్వామి ద్వారా ఎన్నారై హేమసుందర్‌రెడ్డికి విక్రయించి దానిపై రూ. 1.5 కోట్లు తీసుకున్నారు. అందులో నుంచి రూ. 50 లక్షల అప్పులు చెల్లించి, మిగతా కోటి రూపాయలతో నాచారంలో 1600 గజాల స్థలాన్ని ఖరీదు చేసి, దానిని డెవెలప్‌మెంట్ కోసం ప్రయత్నించారు. అయితే రంగస్వామి దానిని పూర్తిస్థాయిలో డెవెలప్‌మెంట్ చేయలేక, ప్రసాద్‌కు డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడైన సత్యప్రసాద్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. అయితే ఈ కేసులో ఇరువర్గాలు మాట్లాడుకొని కేసులు వద్దని రాజీ కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని దర్యాప్తు అధికారి ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు చెప్పాడు. దీంతో రంగంలోకి దిగిన ఇన్‌స్పెక్టర్ సుధాకర్ మొతం సొమ్ములో 10 శాతం రూ. 15 లక్షలు ఇస్తేనే కేసు క్లోజ్ చేస్తానంటూ రంగస్వామికి తెలిపాడు. తమకు బదిలీలు ఉన్నాయని ఒప్పందం ప్రకారం మిగతా సొమ్ము తీసుకురావాలని ఒత్తిడి చేయడంతో రంగస్వామి ఏసీబీని ఆశ్రయించాడు.

ఎవరి వాటా ఎంత?

నగరంలో రూ. 75 లక్షల కంటే ఎక్కువ ఆర్థిక నష్టం జరిగిన కేసులను సీసీఎస్‌లో నమోదు చేస్తుంటారు. బాధితులు డీసీపీని కలిసి ఫిర్యాదు చేసిన తరువాత ఆ ఫిర్యాదుపై ప్రాథమిక దర్యాప్తు జరిపి బాధితులిచ్చిన

కేసుకు 10 శాతం లంచం ఇవ్వాల్సిందే.. ఏసీబీకి దొరికిన సీఐ సుధాకర్ ఉన్నతాధికారులకు వాటాలున్నట్లు వెల్లడి

ఫిర్యాదులో వాస్తవాలుంటే కేసు నమోదు చేసి, దర్యాప్తు బాధ్యతలను ఆయా ఏసీపీల నేతృత్వంలోని బృందాలకు అప్పగిస్తుంటారు. ఆయా కేసుల తీవ్రతను బట్టి 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇక్కడే ఇచ్చి పంపడం, మరికొందరిని అరెస్ట్ చేయడం చేస్తుంటారు. రంగస్వామి కేసును కూడా టీమ్ 7కు అప్పగించారు. ఈ టీమ్‌కు ఏసీపీ ఉండగా ఇన్‌స్పెక్టర్ సుధాకర్ బృంద సభ్యుడిగా ఉన్నాడు. ఈ కేసు దర్యాప్తును ఇన్‌స్పెక్టర్ సుధాకర్ చూస్తుండటంతో అన్ని వ్యవహారాలు అతడే మాట్లాడాడు. లంచం డబ్బులో ఉన్నతాధికారులకు కూడా వాటాలున్నాయని ఏసీబీకి పట్టుబడ్డ ఇన్‌స్పెక్టర్, డబ్బులిచ్చిన బాధితుడు సైతం వెల్లడించడంతో ఏసీబీ మాత్రం సాధారణంగా విచారణ జరిపి ఏసీపీని వదిలేసిందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

సీఐ సుధాకర్‌కు రిమాండ్

నాంపల్లి కోర్టులు, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) డిటెక్టివ్ డిపార్టుమెంట్ (డీడీ), ఆర్థిక నేరాల విభాగం టీమ్ 7లో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న చామకూరి సుధాకర్‌ను శుక్రవారం నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చగా 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ జడ్జి అఫ్రోజ్ అక్తర్ ఉత్తర్వులు జారీ చేశారు.

34 స్కూల్ బస్సులు సీజ్

సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా రోడ్డెక్కిన 34 విద్యాసంస్థల బస్సులను సీజ్ చేశామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. నాలుగు బృందాలుగా ఏర్పడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా తనిఖీలు చేపట్టామని పేర్కొన్నారు. ఫిట్‌నెస్‌లేని, 15 ఏండ్లు నిండిన బస్సులను ఎట్టి పరిస్థితుల్లో నడపకూడదని తెలిపారు. డ్రైవర్ ఎంపికలో నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థ బస్సు తప్పనిసరిగా రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని వివరించారు. తనిఖీల్లో కిరణ్ రెడ్డి, కృష్ణవేణి, సునీత, ఉపాసిని, త్రివేణి, అనూష, నవీన్, ప్రతాప్ రాజా తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

అద్దెకోసం వచ్చి.. దోపిడీకి యత్నం

ఉప్పల్, జూన్ 14 : ఇంటి అద్దెకోసం వచ్చి దోపిడీకి యత్నించిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిలుకానగర్‌లో పిట్టల సుదర్శన్ కు బట్టల వ్యాపారం ఉంది. కింది అంతస్తులో వ్యాపారం చేసుకుంటూ నివాసముంటున్నారు. మొదటి అంతస్తులో ఒక ఫోర్షన్ ఖాళీగా ఉంది. ఇద్దరు అపరిచిత వ్యక్తులు గురువారం రాత్రి వచ్చి పై ఫోర్షన్ అద్దెకు కావాలని అడిగారు. ఇంటి యజమాని నిరాకరించాడు. కొంత సమయం తర్వాత సుదర్శన్ పైన ఉన్న గదికి తాళం వేయడానికి వెళ్లాడు. అక్కడే ఉన్న ఇద్దరు వ్యక్తులు అతడిని పట్టుకొని నోట్లో కర్చీప్ పెట్టి దాడి చేశారు. వెంట తెచ్చుకొన్న స్ప్రేను కొట్టే ప్రయత్నంలో అతడు గట్టిగా అరిచాడు. పక్కనే కిరాయికి ఉంటున్నవారు వచ్చి పట్టుకున్నారు. నిందితులు ఇద్దరు మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రీతి సన్వాని అలియాస్ హిమాన్షి, గాంధీరామ్ కస్తూరిగా గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాంగ్‌రూట్‌లో వెళ్లి.. బైక్‌ను ఢీకొట్టి

యువకుడు మృతి

శేరిలింగంపల్లి, జూన్ 14: రాంగ్‌రూట్‌లో నిర్లక్ష్యంగా వాహనం నడిపిన ఓ యువకుడు మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొని తలకు తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఏపీలోని శ్రీకాకుళం జిల్లా గుణపాలెంకు చెందిన బలగ మనోజ్‌కుమార్(24) కొత్తగూడలోని నీలం మెన్స్ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం హాస్టల్ నుంచి ద్విచక్రవాహనంపై రాంగ్‌రూట్‌లో కొత్తగూడ జంక్షన్ వైపు దూసుకెళ్లాడు. గచ్చిబౌలి నుంచి మియాపూర్ వైపు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో మనోజ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రద్యుమ్నను అప్పగించాలని.. సీఐడీ పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : నకిలీ పాస్‌పోర్టులను జారీ చేసేందుకు ఏజెంట్ల ద్వారా ఒప్పందం కుదుర్చుకున్న రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ ప్రద్యుమ్నకుమార్ బెహరా అలియాస్ పీకే బెహరాను 5 రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ శుక్రవారం సీఐడీ అధికారులు 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట పిటిషన్ దాఖలు చేశారు. నిందితుడి తరపు న్యాయవాదికి అధికారులు నోటీసులు జారీ చేశారు. నిందితుడు ఏపీలోని విజయవాడ రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసులో సీనియర్ సూపరింటెండెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఏజెంట్ల ఆయనతో ఒప్పందం కుదుర్చుకుని నకిలీ పాస్‌పోర్టుల జారీకి తెర లేపారు. ఏజెంట్ల ద్వారా ఒక్కో పాస్‌పోర్ట్‌కు డబ్బులు తీసుకుని, నకిలీ పత్రాలను పరిశీలించకుండానే సంతకం చేసి పాస్‌పోర్టులను జారీ చేసినట్లు అధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. ఈ నెల 12నుంచి రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో కొనసాగుతున్నారు.

పోలీసునంటూ డబ్బులు వసూలు

సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): స్టార్ హోటల్‌లో గదిని తీసుకొని కాల్‌గర్ల్స్‌ను బుక్ చేసుకునే వారిని లక్ష్యంగా చేసుకొని బ్లాక్‌మెయిల్ చేస్తున్న నకిలీ పోలీసును నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాల్ కథనం ప్రకారం.. సికింద్రాబాద్ పార్శిగుట్టకు చెందిన సన్నీ జాదవ్ సోమాజిగూలో ఒక ఇన్సూరెన్స్ కంపెనీలో ఏజెంట్‌గా పనిచేశాడు. ఆన్‌లైన్‌లో గ్యాంబ్లింగ్ గేమ్‌లు, రేసింగ్ ఆడుతూ వచ్చే జీతాన్ని ఖర్చు చేసేవాడు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్‌లో పోలీస్ ఐడీ కార్డు సేకరించి పోలీసు అవతారమెత్తాడు. 2017లో మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపించిన తీరు మార్చుకోలేదు. పోలీసునంటూ చెప్పుకుంటూ 2023 ఫిబ్రవరిలో సికింద్రాబాద్‌లోని హోటల్ మ్యారెట్‌కు వెళ్లాడు. బాధితులను హోటల్ టెర్రస్‌పైకి తీసికెళ్లాడు. మీ నగ్న వీడియోలు నా దగ్గర ఉన్నాయని రూ. 5 లక్షలు డిమాండ్ చేసి తీసుకున్నాడు. ఓ బాధితుడి మెడలో నుంచి 2 తులాల బంగారు గొలుసు లాక్కున్నాడు. ఆ తరువాత బ్లాక్‌మెయిల్ చేస్తూ మరో రూ. 5 లక్షలు తీసుకున్నాడు. వేధింపులు పెరగడంతో బాధితుడు టాస్క్‌ఫోర్స్‌ను ఆశ్రయించగా నిందితుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ. 3 లక్షల నగదు, ఇతర వస్తువులు రికవరీ చేసి గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు.

కాంగ్రెస్ కార్పొరేటర్ నరేందర్ అరెస్టు

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రూ. 9 కోట్లు స్వాహా

బడంగ్‌పేట, జూన్14: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ నరేందర్ కుమార్(కాంగ్రెస్) అలియాస్ నందు అరెస్టయ్యారు. ఫోర్జరీ సంతకాలతో నకిలీ డాక్యుమెంట్లు చేశారన్న ఆరోపణలతో పాటు డబ్బులు తీసుకున్న కేసుల్లో అరెస్టు చేసినట్లు సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. చితోజు కృష్ణకు మీర్‌పేట కార్పొరేటర్ నరేందర్ కుమార్ తాను రియల్ ఎస్టేట్ చేస్తున్నానంటు నమ్మించారు. పెట్టుబడి పెడితే అధికంగా లాభం వస్తుందని నమ్మించి కృష్ణ దగ్గర నుంచి సుమారు రూ.5 కోట్లు , బొడ్డు పల్లి సతీశ్ దగ్గర రూ.4 కోట్లు తీసుకున్నాడు. సర్వే నంబర్ 76ఆ,74ఇ, 76ఆ 75 ఆ, 74ఇ, 74ఆ, 75ఇ, 75ఆ, విస్తీర్ణం గల 6.17 ఎకరాల భూమి కొంగర కలాన్‌లో ఉందని ఇద్దరిని నమ్మించాడు. అగ్రిమెంట్ సేల్ చేశామని, డబ్బులు మొత్తం చెల్లిస్తే ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని నమ్మించాడు. అగ్రిమెంట్ సేల్స్ చేసినట్లు , నాన్ జ్యుడిక్షల్ స్టాంప్ కాగితాలు, బో గస్ కాగితాలు సృ ష్టించి వా రిని నమ్మించారు. రిజిస్ట్రేషన్ గురించి కృష్ణ, సతీశ్‌లు పలుమార్లు అడుగగా వాయిదా వేయడంతో వారికి అనుమానం వచ్చి ఆరా తీశారు. భూమికి సంబంధించిన తుమ్మల ధీరజ్ రెడ్డి , తోట మాధవ రెడ్డి, గుండు శ్రీకాంత్ లు కొంగర కలాన్‌లో ఉన్న తమ భూమిని ఎవరికి అమ్మలేదని తెలిపారు. విషయం తెలుసుకున్న కృష్ణ మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి నరేందర్ కుమార్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రూ.1.5కోట్లకు సీహ్వో భూమి తనాఖా

అధ్యక్ష, కార్యదర్శుల అరెస్ట్

సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): కంచె చేను మేసిందన్న చందంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్స్ అసోసియేషన్‌కు చెందిన రూ.75కోట్ల విలువైన భూమిని అసోసియేషన్ సభ్యులకు తెలియకుండా కేవలం రూ.1.5 కోట్లకు తనాఖా పెట్టిన అధ్యక్ష, కార్యదర్శులను సైబరాబాద్ ఆర్థిక నేర విభాగం పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. కొంత మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంతా కలిసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్స్ ఎంప్లాయీస్ హౌసింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ (సీహ్వో)పేరుతో ఒక సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం మండలం, ఉస్మాన్‌నగర్ గ్రామంలో సొసైటీని రిజిస్టర్ చేయించారు. సీహ్వో ఏర్పడిన తరువాత సభ్యులంతా కలిసి అదే గ్రామంలో సీహ్వో సొసైటీ పేరుమీద 2007 జనవరి 19న 6 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. కొన్ని రోజుల తరువాత అదే స్థలం పక్కన మరో 3 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి 2007 ఫిబ్రవరి 19న సొసైటీ పేరున రిజిస్టర్ చేయించారు. ఆ స్థలం పక్కనే మరో 5 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి, అందులో 240అపార్ట్‌మెంట్లు, 15విల్లాలు నిర్మించి సొసైటీ సభ్యులకు 2016లో అప్పగించారు. అయితే సొసైటీలోని మిగిలిన 345మంది సభ్యులకు సంబంధించిన 6 ఎకరాల స్థలం మిగిలి ఉంది.

ఇదిలా ఉండగా 2018లో జరిగిన ఎన్నికల్లో సొసైటీ అధ్యక్షుడిగా జూబ్లీహిల్స్ ప్రాంతానికి చెందిన గుజ్జూరి అశోక్‌రావు, కార్యదర్శిగా గచ్చిబౌలికి చెందిన చావ ఉదయ్‌కుమార్ ఎన్నికయ్యారు. అయితే సొసైటీకి చెందిన ఒక సభ్యుడు గత ఏప్రిల్ 16న సొసైటీ స్థలానికి సంబంధించి ఈసీ(ఎన్‌క్యుంబరెన్స్ సర్టిఫికెట్)తీయగా అందులో రూ.75 కోట్ల విలువైన 3 ఎకరాల భూమిని రూ.1.5లకు 2019 ఆగస్టు 21న సొసైటీ అధ్యక్షుడు అశోక్‌రావు, కార్యదర్శి ఉదయ్‌కుమార్‌లు తనాఖా పెట్టినట్లు తేలింది. దీంతో ఖంగుతిన్న సదరు సభ్యుడు విషయాన్ని ఇతర సభ్యులకు చేరవేశాడు. అక్రమంగా తనాఖా పెట్టిన అధ్యక్ష, కార్యదర్శులపై సీహ్వో సభ్యులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అశోక్‌రావు, ఉదయ్‌కుమార్‌లను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఆర్థిక నేర విభాగం డీసీపీ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు దర్యాప్తు చేస్తున్నారు.

పేటీఎం నుంచి డబ్బులు పంపిస్తానంటూ బురిడీ

నిందితుడు సందీప్ కుమార్

బంజారాహిల్స్, జూన్ 14: తనకు అర్జెంట్‌గా డబ్బుల అవసరం ఉందని, పేటీఎం ద్వారా మీకు పంపిస్తానంటూ బురిడీ కొట్టిస్తున్న వ్యక్తిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ డీఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్‌నగర్‌కు చెందిన నర్రా సందీప్ కుమార్ కొంతకాలంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఏటీఎం సెంటర్లు, పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి తనకు అర్జెంట్‌గా డబ్బులు కావాలని నగదు ఇస్తే పేటీఎం ద్వారా నేరుగా డబ్బులు అకౌంట్‌కు పంపిస్తానంటూ నమ్మిస్తూ నకిలీ యాప్ ద్వారా బురిడీ కొట్టిస్తున్నాడు. జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో రాజు అనే వ్యక్తి వద్దనుంచి రూ.35వేలు, శ్రీనును అనే వ్యక్తివద్ద నుంచి రూ.12వేలు తీసుకుని పారిపోయాడు. బాధితుల ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు నిందితుడు సందీప్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఐటీ కారిడార్‌లో మైక్రోసాఫ్ట్ కనెక్టర్ బస్

సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రత్యేకంగా బస్సు సర్వీసును ప్రారంభించింది. 'మైక్రోసాఫ్ట్ కనెక్టర్' పేరుతో బస్సును నడుపుతోంది. ఐటీ కారిడార్‌లోని ప్రధాన ప్రాంతాల్లో తిరిగేలా దీన్ని ఏర్పాటు చేసింది. బస్సు ఏర్పాటుతో ద్విచక్ర వాహనాలు, కార్లను ఐటీ కారిడార్‌లో వినియోగించడాన్ని తగ్గించాలన్న ఆలోచనతో దీన్ని ప్రారంభించామని నిర్వాహకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ।। జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం।। గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

GOLD RELEASE

★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

ABROAD EDUCATION

★SAT / GRE/ IELTS Coaching at Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535. NT-333702

HOME TUITIONS

★Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

INSURANCE ADVISOR

★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. NT-334107

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. NT-339515

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

PLOT FOR SALE

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ ప్లాట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్